ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## జూన్ 5నే జైలు నుంచి బయటకు వస్తా

### కేజ్రీవాల్ ఆశాభావం

ఇండియా కూటమి విజయం సాధిస్తే..మేలే

2లో..

సంపుటి: 2 సంచిక: 34 పేజీలు: 4 వెల: రూ.3/- మంగళవారం 14 మే 2024 ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



కొడంగల్‌లో సతీమణి, కుమార్తె నైమిశారెడ్డితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న సీఎం రేవంత్



చింతమడకలో ఓటేసిన కేసీఆర్ ఆయన సతీమణి



బంజారాహిల్స్‌లో తన కుటుంబంతో కలిసి ఓటు వేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# ముగిసిన పోలింగ్



### ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ
### 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్
### 65 శాతం వరకు నమోదయ్యే ఛాన్స్
### హైదరాబాద్‌లో అతి తక్కువగా పోలింగ్ నమోదు
### అమరచింతలో మొరాయించిన ఇవిఎంలు

హైదరాబాద్, మే 13 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. పలు పోలింగ్ కేంద్రాల్లో 6 గంటలలోపు నిల్చున్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు.అక్కడక్కడ చెదురుముదురు సంఘటనలు మినహా సజావుగా పోలింగ్ కొనసాగింది. కాగా వనపర్తి జిల్లా అమరచింత జెడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్ 228/77లో ఈవీఎంలు మొరాయించాయి. రెండు గంటలుగా ఈవీఎంలు పని చేయకపోవడంతో ఓటింగ్‌ను నిలిపివేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం 3 గంటల వరకు 52.34 శాతం పోలింగ్ నమోదైంది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో 39.92 శాతం పోలింగ్ నమోదైంది. మంథని..బెల్లంపల్లి లో ఎక్కవ శాతం ఓటర్లు క్యూ లైన్లో వేచి ఉన్నారు. అలాగే మంచిర్యాల లో సమయం ముగిసినప్పటికి ఓటర్లు బారులు తీరారు. అయితే ఉదయం నుంచే మందకొడిగా పోలింగ్ ప్రారంభం అయ్యింది. నగరంలో అయితే ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపలేదు. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైంది. 65 శాతం దాకా పోలింగ్ నమోదయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు కూడా పోలింగ్ ప్రక్రియ ముగిసింది. తెలంగాణలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన 13 అసెంబ్లీ నియోజక వర్గాల్లో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. సాయంత్రం 4 గంటలకు

..మిగతా 2లో



### వందరోజుల పాలనకు
## ఈ ఎన్నికలు రెఫరెండం
### ఇండియా కూటమి విజయం సాధిస్తోంది
### 75 ఏళ్ల మోడీకి పదవి ఎలా ఇస్తారు
### మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కొడంగల్, మే 13 (ప్రభాత ఉదయం): అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 33.5 శాతం ఓట్లు వచ్చాయని.. ఈ ఎన్నికల్లో అంతకు మించివస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండమని తెలిపారు. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్‌లో కుటుంబసమేతంగా సీఎం రేవంత్ ఓటేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయని.. ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలని హితవుపలికారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని స్పష్టం చేశారు. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి

..మిగతా 2లో

## మొబైల్ టిఫిన్ సెంటర్‌ను ఢీకొన్న బస్సు

### ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం



జనగామ, మే 13 (ప్రభాత ఉదయం): జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మొబైల్ టిఫిన్ సెంటర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..రఘునాథపల్లిలో నేషనల్ హైవేపై హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో మొబైల్ టిఫిన్ సెంటర్‌ను అతివేగంతో వచ్చిన ఆర్టీసీ గరుడ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో అక్కడే టిఫిన్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులు స్పాట్‌లోనే మృతి చెందారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ముంబైలో ఈదురుగాలుల బీభత్సం

### హోర్డింగ్ కూలి ముగ్గురు దుర్మరణం



ముంబై, మే 13 (ప్రభాత ఉదయం): దేశ ఆర్థిక రాజధాని ముంబైలో సోమవారం సాయంత్రం భారీ ఈదురుగాలులు పెను బీభత్సం సృష్టించాయి. తేలికపాటి వర్షంతో పాటు బలమైన గాలులు వీచడంతో ఘట్కోపార్ ప్రాంతంలో భారీ హోర్డింగ్ పేకమూడలా కుప్పకూలి నలుగురు దుర్మరణం పాలయ్యారు. సుమారు 57 మంది గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగి తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. హోర్డింగ్ కింద సుమారు 100 మంది చిక్కుకుని ఉంటారని అంచనా వేస్తున్నారు. ఘట్కోపార్ ప్రాంతంలో భారీ బిల్‌బోర్డ్ కుప్పకూలి పెనువిపత్తు సంభవించిన ఈ ఘటనపై

..మిగతా 2లో


## ప్రశాంతంగా తెలంగాణ పోలింగ్

### భద్రత మధ్య ఇవిఎంల తరలింపు
### పూర్తిస్థాయి ఓటింగ్ శాతం నేడు ప్రకటన
### సిఇవో వికాస్ రాజ్ వెల్లడి




హైదరాబాద్, మే 13 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగాయని రాష్ట్ర ఎన్నికల అధికారి(సీఈవో) వికాస్ రాజ్ వెల్లడించారు. శాంతి భద్రతల సమస్య తలెత్తలేదన్నారు. మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా వచ్చారని పేర్కొన్నారు. ఇంకా 13, 14 వందల పోలింగ్ స్టేషన్లో ఇంకా పోలింగ్ నడుస్తోందని తెలిపారు. ఉదయం నుంచి పోలింగ్ మంచిగా జరిగిందన్నారు. తెలంగాణలో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైందని.. అత్యధికంగా మెదక్‌లో 71.33 శాతం పోలింగ్ నమోదు కాగా.. అత్యల్పంగా హైదరాబాద్‌లో 39.17 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. కేంద్ర ఆధ్వర్యంలో ఉండే యాప్‌లలో 415 ఫిర్యాదులు రాగా.. వేర్వేరు ప్రాంతాల్లో 38 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయన్నారు. 225 ఫిర్యాదులు సీ విజిల్ యాప్ ద్వారా వచ్చాయన్నారు. భారీ బందోబస్తుతో స్ట్రాంగ్‌రూమ్స్‌లో ఈవీఎంలను భద్రపరుస్తామన్నారు. ఈవీఎంలలో సమస్య వస్తే వెంటనే రీప్లేస్ చేశామని..

..మిగతా 2లో



### నేడు వారణాసిలో ప్రధాని
## మోడీ నామినేషన్
### కాశీ వీధుల్లో మోడీ భారీ రోడ్‌షో
### హాజరైన సిఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు

వారణాసి, మే 13 (ప్రభాత ఉదయం): ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి నియోజక వర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం సాయంత్రం నగరంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షో ప్రారంభించ డానికి ముందు లంక ప్రాంతంలోని మాలవ్య చౌరస్తా వద్ద ఉన్న విద్యావేత్త, సంఘ సంస్కర్త మదన్ మోహన్ మాలవ్య విగ్రహానికి ప్రధాని మోడీ పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్న ప్రధాని మోడీ వెంట ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రోడ్‌షోలో పాల్గొన్నారు. 7వ దశ లోక్‌సభ ఎన్నికలలో జూన్ 1న వారణాసి స్థానానికి పోలింగ్ జరగనున్నది. ప్రధాని మోడీ వరుసగా మూడవ పర్యాయం ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. మాత్రాశక్తికి ప్రతిరూపంగా కాషాయ రంగు వస్త్రాలు ధరించి మహిళలు పెద్ద సంఖ్యలో మోడీ ప్రయాణిస్తున్న వాహనం ముందు నడిచారు. మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, మహేశ్వరి, మార్వారీ, తమిళ, పంజాబీ తదితర


# ముగిసిన పోలింగ్





మొదటి పేజీ తరువాయి...

క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. మిగిలిన 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కొనసాగింది. మహబూబాబాద్, పెద్దపల్లి, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని సమస్యాత్మకమైన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఉదయం మొదలయిన పోలింగ్ సాయంత్రం తెలంగాణ వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ఊపందుకుంది. అన్ని నియోజకవర్గాల పరిధిలో ఓటర్లు ఉత్సాహంతో ఓటు వేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 69.81 శాతం, భువనగిరిలో 72.34 శాతం, చేవెళ్లలో 53.15 శాతం, హైదరాబాద్‌లో 39.17 శాతం, కరీంనగర్‌లో 67.67 శాతం, ఖమ్మంలో 70.76 శాతం, మహబూబాబాద్‌లో 68.60 శాతం, మహబూబ్‌నగర్‌లో 68.40 శాతం, మల్కాజ్‌గిరిలో 46.27 శాతం, మెదక్‌లో 71.33 శాతం, నాగర్‌కర్నూల్‌లో 66.53 శాతం, నల్లగొండలో 70.36 శాతం, నిజామాబాద్‌లో 67.96 శాతం, పెద్దపల్లిలో 63.86 శాతం, సికింద్రాబాద్‌లో 42.48 శాతం, వరంగల్‌లో 64.08 శాతం, జహీరాబాద్‌లో 71.91 శాతం పోలింగ్ నమోదైంది. కంటోన్మెంట్ లో 47.88 శాతం - హైదరాబాద్ లో 39 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానంలో సాయంత్రం 5 గంటల వరకూ 47.88 శాతం నమోదైంది. హైదరాబాద్ లో 39 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సాయంత్రం 5 గంటల వరకూ 53.15 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపింది. కామారెడ్డి జిల్లా దోమకొండ ముత్యంపేటలో బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై నిలబడ్డ తమపై ఎస్సై దాడి చేశారని.. నిరసిస్తూ పోలింగ్ బూత్ వద్ద ఇరు పార్టీల కార్యకర్తలు ఆందోళన చేశారు. ఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో ఓ ఓటరు అత్యుత్సాహం ప్రదర్శించాడు. ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిలో జయరాజ్ అనే వ్యక్తి ఓటు వేస్తూ సెల్ఫీ తీశారు. ఎన్నికల అధికారి ఫిర్యాదు మేరకు సదరు ఓటరుపై కేసు నమోదు చేశారు. కామారెడ్డి జిల్లా పిప్రియాల్ తండాలో సాయంత్రం 3 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచి తండా వాసులు పోలింగ్ బహిష్కరించగా.. అధికారులు నచ్చచెప్పడంతో ఓటు వేసేందుకు సాయంత్రం వచ్చారు. కాగా, సమస్యలు పరిష్కరించలేదని గిరిజనులు ఓటింగ్ బహిష్కరించారు. హైదరాబాద్ పాతబస్తీ మీర్ చౌక్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఒకే రూట్ లో మాధవీలత, ఒవైసీ పోలింగ్ కేంద్రాలు పరిశీలించాన్నారు. రెండు వాహనాలు ఒకే రూట్ లో రావడంతో గందరగోళం నెలకొంది. మాధవీలతను పాతబస్తీ వాసులు అడ్డుకున్నారు. ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు యువకులను అక్కడి నుంచి పంపించేశారు. అయితే, పోలీసుల తీరుపై మాధవీలత ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతబస్తీలో ఎన్నికల సిబ్బంది, కొందరు స్థానిక నేతలు ఇంటింటికీ తిరుగుతూ తలుపులు కొట్టి మరీ ఓటర్లను పిలిచారు. అంతా ఓటు వేసేందుకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా నెల్లికుదురు మండలం హేమ్లతాండా పోలింగ్ బూత్ 160లో బాలకృష్ణ అనే ఓటర్ ఓటు వేసే దృశ్యాలను మొబైల్ లో వీడియో తీశాడు. తన తండ్రి గ్రామ పంచాయతీ సిబ్బంది కావడంతో ఫోన్ తో పోలింగ్ బూత్ లోకి అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో ఓటు వేసిన వీడియోను సదరు ఓటరు సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ క్రమంలో ఎన్నికల సిబ్బంది అభ్యంతరం తెలిపారు.



## జూన్ 5నే జైలు నుంచి బయటకు వస్తా

### కేజ్రీవాల్ ఆశాభావం

### ఇండియా కూటమి విజయం సాధిస్తే..మేలే

న్యూఢిల్లీ, మే 13 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన పక్షంలో జూన్ 5న తాను తీహార్ జైలు నుంచి తిరిగి వస్తానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయి ఎన్నికల ప్రచారం కోసం మూడు వారాల మధ్యంతర బెయిల్‌పై విడుదలైన కేజ్రావాల్ జూన్ 2న తిరిగి తీహార్ జైలుకు వెళ్లవలసి ఉంటుంది. ఏడు దశల లోక్‌సభ ఎన్నికల చివరి దశ జూన్ 1న జరగనున్నది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఆప్ కౌన్సిలర్లను ఉద్దేశించి కేజ్రీవాల్ సోమవారం ప్రసంగిస్తూ తీహార్ జైలులో జుడిషియల్ కస్టడీలో ఉన్న తనను నైతికంగా దెబ్బతీయడానికి, అవమానించడానికి ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తీహార్ జైలులోని తన సెల్‌లో రెండు సిసిటివి కెమెరాలు ఉన్నాయని, వాటి ద్వారా తన కదలికలను 13 మంది అధికారులు పర్యవేక్షించారని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీకి కూడా సిసిటివి ఫీడ్ వెళ్లేదని, ఆయన కూడా తనను గమనించేవారని కేజ్రీవాల్ ఆరోపించారు. ప్రధాని మోడీ తనపైన ఎందుకు అంత కక్ష పెట్టుకున్నారో తనకు తెలియదని ఆయన చెప్పారు. ఆప్ నాయకులంటే ప్రజలకు గౌరవంతోపాటు అభిమానం ఉందని, మనం చేసే పనులను చూసి బిజెపి నాయకులు భయపడుతున్నారని ఆయన అన్నారు. జూన్ 2న తాను తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, జూన్ 4న జైలులో నుంచే ఎన్నికల ఫలితాలను గమనిస్తుంటానని ఆయన చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే జూన్ 5న తాను జైలు నుంచి బయటకు వస్తానని కేజ్రీవాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా..ఆదివారం పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమైన కేజ్రీవాల్ తన అరెస్టు తర్వాత బిజెపి ఎన్నికల ప్రయత్నాలు చేసినప్పటికీ చీలిపోనందుకు వారిని అభినందించారు. తన అరెస్టు తర్వాత చీలిపోకుండా మరింత సంఘటితమైనందుకు ఆప్ ఎమ్మెల్యేలను ఆయన అభినందించారు.



### నేడు వారణాసిలో ప్రధాని

## మోడీ నామినేషన్

మొదటి పేజీ తరువాయి...

భాషలకు చెందిన ప్రజలు 11 జోన్లలోని 100 పాయింట్ల వద్ద ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికారు.శంఖనాదాలు, డోలు, డమరుక వాయిద్యాల హోరుతో రోడ్‌షో మార్మోగిపోయింది. రోడ్‌షో మార్గం పొడవునా కాశీ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యక్తుల కటౌట్లను అమర్చారు. సంత్ రవిదాస్ గేట్, అస్సీ, శివాల, సోనార్‌పురా, జంగంబాడి, గోదౌలియా మీదుగా రోడ్‌షో కాశీ విశ్వనాథుని ఆలయం వరకు సాగింది. అనంతరం గంగానదిలో పుణ్యస్నానమాచరించిన మోడీ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం బిఎల్‌డబ్లు అతిథిగృహంలో ప్రధాని మోడీ రాత్రి బసచేశారు. కాశీ విశ్వనాథుని మందిరం నుంచి బయల్దేరిన ప్రధాని మోడీ కాన్వాయ్ మైదాగిన్ చౌరహా, కబీర్‌చౌర, లాహురబీర్ తేలియాబాగ్ తిరాహా, చౌకాఘాట్ చౌరాహా, లక్డీ మండి, కంటోన్మెంట్ ఓవర్‌బ్రిడ్జి, లహర్తరా, మండూవాదీ చౌరహా, కాకర్‌మట్ట ఓవర్‌బ్రిడ్జి ప్రాంతాల మీదుగా బిఎల్‌డబ్లు అతిథిగృహం చేరుకుంది.

## ముంబైలో ఈదురుగాలుల బీభత్సం

మొదటి పేజీ తరువాయి...

ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్టు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. 'బిల్‌బోర్డ్ కింద చిక్కుకున్న 47 మందిని ఇంతవరకూ సురక్షితంగా బయటకు తెచ్చాం. యుద్ధప్రాతిపదికన ముంబై పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్, డిజాస్టర్ మేనేజిమెంట్ సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనపై అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించాం' అని ఫడ్నవిస్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. బృహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భూషణ్ గగ్గాని ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియజేస్తూ, ఎన్‌డీఆర్‌ఎఫ్ టీమ్‌ను కూడా రంగంలోకి దింపామని, గ్యాస్ కట్టర్లను కూడా ఘటనా స్థలికి పంపామని చెప్పారు. హోర్డింగ్ కుప్పకూలిన ఘటనపై రైల్వే అండ్ అడ్వర్‌టైజ్‌మెంట్ కంపెనీ ఎగో మీడియాపై డిజాస్టర్ మేనేజిమెంట్ యాక్ట్ కింద బీఎంసీ ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. కాగా, క్షతగాత్రులను తక్షణ చికిత్స కోసం రాజావాడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



### వందరోజుల పాలనకు

## ఈ ఎన్నికలు రెఫరెండం

మొదటి పేజీ తరువాయి...

ఎవరూ సిద్ధంగా లేరని సీఎం వెల్లడించారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోందని.. 400 సీట్లు ఎట్లా సాధ్యమని ప్రశ్నించారు. 13 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ.. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని విమర్శించారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవన్నారు. సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదని నిలదీశారు. దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇండియా కూటమి పేరుతో తాము ప్రజలను ఓట్లు అడుగుతోంటే... మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందన్నారు. ఎవరు నామ్ దార్.. ఎవరు కామ్ దార్ దీన్నిబట్టి తెలుస్తోందన్నారు. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమని అన్నారు. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోందని.. మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవన్నారు. నవనీత్ కౌర్ 15 సెకన్ల కామెంట్స్‌పై చర్యలు లేవని మండిపడ్డారు. బీజేపీ నేతలపై ఎంహెచ్‌ఏ కంప్లైంట్ చేయదని ప్రశ్నించారు. కానీ ఒక వీడియో వైరల్ కేసులో తమపై ఎంహెచ్‌ఏ రంగంలోకి దిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్యాప్తు ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు. బీజేపీ వాషింగ్ మెషిన్‌లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయా? అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా.. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించాలన్నారు. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని అడిగారు. రైతు బంధు ఎలా ఇచ్చామో.. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని మరోసారి స్పష్టం చేశారు. రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులను గుజరాత్‌కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని ప్రయత్నిస్తోందన్నారు. కేసీఆర్‌పై తనకు సానుభూతి ఉందన్నారు. మానసిక ఒత్తిడితో, నిరాశతో భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కూడా కేఏపాల్ లాగే మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సెటైర్ విసిరారు.

## ప్రశాంతంగా తెలంగాణ పోలింగ్

మొదటి పేజీ తరువాయి...

సాయంత్రం ఐదు గంటలకు వచ్చిన పోలింగ్ శాతం అంచనానే అంటూ సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. రాత్రి 7 గంటల తర్వాత కచ్చితమైన పోలింగ్ శాతం వస్తుందని.. మంగళవారమే పూర్తి పోలింగ్ శాతం వస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు 330 కోట్లు సీజ్ చేశామన్నారు. 44 కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయని.. జనరల్ అబ్జర్వర్స్ ఇచ్చే నివేదిక మేరకు ఎక్కడైనా రీపోలింగ్ అవసరమా లేదా నిర్ణయిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా పోలింగ్ కేంద్రాల్లో ప్రజల స్వచ్ఛందంగా ఓటు వేయడానికి వచ్చారన్నారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో భారీ సంఖ్యలో క్యూలైన్లో ఓటర్లు ఉన్నారన్నారు. ఆదివారం మధ్యాహ్నం వర్షం కారణంగా పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరడానికి కొంత ఆలస్యమైందని తెలిపారు. వర్షం కురిసినప్పటికీ ఎక్కడా ఇబ్బంది లేకుండా పోలింగ్ సిబ్బంది సరైన సమయానికి పోలింగ్ను స్టార్ట్ చేశారన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడైనా సమస్య ఉంటే 1950కి ఫిర్యాదు చేయాలన్నారు. 70 శాతం పోలింగ్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు సీఈవో వికాస్ రాజ్ పేర్కొన్నారు. కొన్ని చోట్ల వర్షాల వల్ల నిర్మల్,ఆదిలాబాద్, ఆసిఫాబాద్‌లో ఇబ్బందులు వచ్చాయన్నారు. 1-2 శాతం ఈవీఎంలు ఆలస్యంగా వెళ్లాయన్నారు. పరిస్థితి అంతా అదుపులోనే ఉందని తెలిపారు. తెల్లవారుజామున 5:30 గంటలకే మాక్ పోలింగ్ జరిగిందని.. 7 గంటలకు పోలింగ్ స్టార్ట్ అయిందని తెలిపారు. లా అండ్ ఆర్డర్ బాగుందన్నారు. ఈవీఎంలు కొన్ని చోట్ల మొరాయించాయన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీద ఫిర్యాదును చెక్ చేస్తామని సీఈవో వికాస్ రాజ్ వెల్లడించారు. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ జరిగింది. అతి సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియగా.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 5 గంటలకు ముగిసింది. అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. తెలంగాణలో 61.66 శాతం పోలింగ్ నమోదైంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ సాయంత్రం 4 గంటలకే ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలోని 5 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ముగిసింది.

## తెలంగాణ, ఏపీల్లో ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖులు














# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఉత్సాహంగా ఓటు వేసిన ఓటర్లు


హైదర్ గూడ బస్తీలో ఓటు వేసిన వివిధ పార్టీల నాయకులు


ఓటు వేసిన బుద్వేల్ వాసులు


రాజేంద్ర నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన బీఆర్ఎస్ నాయకుడు కె.రఘు గౌడ్


ఓటు వేసిన హైదర్ గూడ మహిళలు

బుద్వేల్, మే13(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో 6,12,000 పై చిలుక ఓట్లు ఉండగా, సాయంత్రం ఆరు గంటల వరకు 60 శాతం పోలింగ్ జరిగింది.

**గట్టి పోలీసు బందోబస్తు :**


పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు బి నాగేంద్రబాబు, పి మధు, వెంకట్రామిరెడ్డిల నేతృత్వంలో పోలింగ్ స్టేషన్ ల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

**ఓటు వేసిన ప్రముఖులు :**

రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి పరిసర కాలనీలలో నివాసం ఉంటున్న మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ , మాజీ టీఎస్పీఎస్సీ చైర్మన్ డాక్టర్ బి జనార్ధన్ రెడ్డి లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



తాను ఓటు వేశానని చూపుతున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధారాణి


బుద్వేల్ లో ఓటు వేసిన మాజీ వార్డు కమిటీ సభ్యురాలు అప్పారెడ్డి గూడెం మాధవి


ఓటు వేసినట్లు చూపుతున్న పలుగుచెరువు మహేష్, బొక్క ప్రభాకర్ రెడ్డి తదితరులు


ఓటు వేసిన అక్కెం రాఘవేందర్ యాదవ్, తోకల సుధాకర్ రెడ్డి, తదితరులు


ఓటు వేసిన ఓబీసీ మోర్చా నాయకుడు సులిగె వెంకటేష్ తదితరులు


ఓటు వేసిన పాస్టర్ పాల్ దేవరాజ్, పాస్టర్ జే పీ పాల్ కుటుంబ సభ్యులు


పెద్ద తూప్రలో....


క్యూలో నిలబడ్డ మహిళలు


ఓటు వేసాం అంటున్న మహిళలు

# చేవెళ్ల పార్లమెంటు పరిధిలో ప్రశాంతంగా పోలింగ్

బుద్వేల్, మే13(ప్రభాత ఉదయం): చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సోమవారం నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్ లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం 7.00 గంటలకు ముందే అనేక మంది ఓటర్లు పోలింగ్ బూత్ ల వద్దకు తరలి వచ్చి, క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చేవెళ్ళ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక సైతం ఉదయం వేళలోనే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజక వర్గం పరిది లోని తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేశారు.

**ఎన్నికల ప్రక్రియపై రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శశాంక ప్రత్యేక మానిటరింగ్**

చేవెళ్ళ పార్లమెంట్ పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. ఎన్నికల ప్రక్రియ పై రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శశాంక ప్రత్యేకంగా మానిటరింగ్ చేశారు. రాజేందర్ నగర్ లోని నార్మ్ గెస్ట్ హౌస్ నుంచే ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా మానిటరింగ్ చేశారు. తన దృష్టికి వచ్చే అంశాలపై అధికారులను అప్రమత్తం చేస్తూ పలు సూచనలు చేశారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం 9 గంటలకు వరకు 10.28శాతం, 11 గంటల వరకు 20.35 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 34.56 శాతం, మూడు గంటల వరకు 45.35 శాతం పోలింగ్ నమోదయింది. సాయంత్రం 5.00 గంటల వరకు 53.15 శాతం పోలింగ్ నమోదయింది. ఓటు వేసేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. గంట గంటకు పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. చేవేళ్ళ పార్లమెంటు నియోజక వర్గం మొత్తంగా పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగింది.


ఓటు వేయడానికి వేచి ఉన్న మహిళలు


మహేశ్వరం నియోజకవర్గం లో ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు


చంటి బిడ్డను ఎత్తుకుని ఓటు వేశానని చూపుతున్న మహిళ


తాను ఓటు వేశానంటున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసినట్లు చూపుతున్న అసదుద్దీన్ ఒవైసీ

# శాస్త్రిపురంలో ఓటు వేసిన అసదుద్దీన్ ఓవైసీ

బుద్వేల్, మే13(ప్రభాత ఉదయం): మజ్లీస్ పార్టీ అధ్యక్షుడు , హైదరాబాద్ పార్లమెంటు మజ్లీస్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ లో రాజేంద్రనగర్ సర్కిల్ శాస్త్రి పురం లోని సెయింట్ ఫయాజ్ హైస్కూల్ లో గల 401 పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇండియా కూటమిపై తాను ఏమి మాట్లాడలేనని, తమ పార్టీకి ఆ కూటమితో ఎలాంటి సంబంధం లేదని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానం గా చెప్పారు. బీజేపీ 400 సీట్లు అన్నప్పుడే దళితులు, రాజ్యాంగాన్ని అభిమానించే వారు ఆలోచనలో పడ్డారని గుర్తు చేశారు . రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అట్టడుగు స్థాయి ప్రజలు సిద్ధమైన్నారన్నారు. ఎన్నికల తర్వాత ప్రధానిగా అమిత్ షా వస్తారంట కదా మోడీ దిగిపోతాదంట అని ఆప్ నేత అరవింద్ కేజ్రివాల్ అంటున్నారని దానికి మీ సమాధానం ఏంటి అని అడగగా అది బీజేపీ అంతర్గత వ్యవహారమన్నారు. సోమవారం మీ జన్మదినం అంట ఎలా జరుపుకుంటారు అని ప్రశ్నించగా తాను జన్మదిన వేడుకలు జరుపుకోనని తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. భారతదేశంలో వ్యక్తి ప్రభావం ఉండదని, దేశమే ముఖ్యమని గుర్తు చేశారు. దేశానికి సేవకులుగా మాత్రమే తాను పనిచేస్తున్నామన్నారు. ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో సునాయాసంగా విజయం సాధిస్తానని తెలిపారు.



శాస్త్రిపురం సెయింట్ ఫయాజ్ హైస్కూల్ లోని 401 పోలింగ్ బూత్ లో ఓటు వేస్తున్న మజ్లీస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ


ఓటు వేసిన ప్రభాత ఉదయం దిన పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డి


ఓటు వేసిన సీనియర్ జర్నలిస్టు అప్పారెడ్డి గూడెం భీమయ్య

# ఓటు వేసిన జర్నలిస్టులు

బుద్వేల్, మే13(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టు మిత్రులు పార్లమెంట్ ఎన్నికలలో హుషారుగా పోలింగ్ లో పాల్గొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో పోలింగ్ ప్రక్రియను గమనిస్తూ తాము నివాసం ఉంటున్న ప్రాంతాలలో గల పోలింగ్ బూతులకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనేక మందిని ఓటు వేసే విధంగా ప్రోత్సహించారు.


ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ జర్నలిస్టు బుడిగెల బాబు రావు దంపతులు


ఓటు వేసిన సీనియర్ జర్నలిస్టు ఎం. బాలసుబ్రహ్మణ్యం దంపతులు


ఎర్రబోడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన బూత్ వద్ద బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనితారెడ్డి, బూత్ ఇన్చార్జిలు మల్లేష్ చారి లు ఓటర్లకు స్లిప్పులు అందజేస్తున్న దృశ్యం

# ప్రధానిగా నరేంద్ర మోడీ.. చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు గెలవాలి

**నరేంద్ర మోడీపై ఉన్న అభిమానంతో పార్టీకి సేవలందించిన మహిళా నాయకురాళ్ళు**

**ఎర్రబోడలో మేకల వనితా దామోదర్ రెడ్డి సేవలు**

బుద్వేల్, మే13(ప్రభాత ఉదయం) : బీజేపీ అంటే ఎనలేని గౌరవం... ప్రధాని నరేంద్ర మోడీపై ఉన్న అమితమైన ప్రేమ... నిజాయితీగా ప్రజలకు సేవలందించే కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై ఉన్న అభిమానంతో మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఉన్న మేకల వనిత దామోదర్ రెడ్డి గడిచిన నెల రోజులుగా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు. ఎర్రబోడ, హైదర్ గూడ పరిసర బస్తీలలో తనకు తెలిసిన స్నేహితులు, కాలనీవాసుల ఇంటింటికి తిరిగి బీజేపీ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. పోలింగ్ రోజు దినమంతా ఓటరు స్లిప్పులను పంచుతూ... పోలింగ్ ఏజెంట్ గా కూర్చుని... పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజైనా సోమవారం హైదర్ గూడ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లే ఓటర్లకు పోలింగ్ స్లిప్పులను పంచుతూ ఆమె రోజంతా సేవలందించారు. ఆమెకు తోడుగా పార్టీ నాయకులు మల్లేష్ చారి సహకారం అందజేశారు. పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కె. ఉమామహేశ్వరి రెడ్డి సైతం పోలింగ్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.


ఎర్రబోడలో ఓటర్లకు పోలింగ్ స్లిప్పులను అందచేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు కొమ్మిరెడ్డి ఉమా మహేశ్వరీ రెడ్డి, జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి లు

# పార్టీ కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు

## పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి



బుద్వేల్, మే13(ప్రభాత ఉదయం): చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని విజయాన్ని కాంక్షిస్తూ కష్టపడ్డ పార్టీ కుటుంభ సభ్యులకు,ప్రజాప్రతినిధులకు,పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు, శ్రేయాభిలాషులకు మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రచారం నుండి పోలింగ్ ప్రశాంతంగా జరిగే వరకు అహర్నిశలు శ్రమించిన పార్టీలోని ప్రతి ఒక్కరికి సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధంగా భావించి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని ఓట్లు వేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు,ఓటర్లందరికి సబితా ఇంద్రారెడ్డి గారు ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి నేడు పోలింగ్ ముగిసే వరకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకై ప్రచారం చేసి, అహర్నిశలు పార్టీకీ సేవలందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ రోజు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులకు ,బూత్ ఇంచార్జిలకు,బూత్ కమిటి సబ్యులకు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మరియు బీఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటు వేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు


మైలార్ దేవ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గల 377 పోలింగ్ బూత్ లో ఓటు వేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


బీజేపీ పార్టీ నాయకులతో కలిసి ఓటు వేశానని చూపుతున్న మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, మే13 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సోమవారం మైలార్ దేవ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చే రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ప్రకాష్ గౌడ్ కు ఓటు హక్కు ఉంది మైనార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సైతం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు వేశారు. గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, రాజేంద్ర నగర్ డివిజన్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ శివరాంపల్లి దళిత బస్తిలో తన ఓటు వినియోగించుకున్నారు. అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం. సంగీత గౌరీ శంకర్ హైదర్ గూడ లో ఓటు వేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమార్జునురెడ్డి తన సతీమణి అన్నపురెడ్డి స్వర్ణలతారెడ్డి, కుమారుడు, కోడలు తో కలిసి కిస్మత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.


శివరాంపల్లి దళిత బస్తీలో భర్త పి జయప్రకాష్ తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పి అర్చన


హైదర్‌గూడ లో ఓటు వేసిన అత్తాపూర్ కార్పొరేటర్ ఎం. సంగీత గౌరీ శంకర్


కిస్మత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నపురెడ్డి భీమార్జునురెడ్డి

# ప్రశాంతంగా పోలింగ్



శివరాంపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి



బారులు తీరిన ఓటర్లు



క్యూ కట్టిన ఓటర్లు

## పోలింగ్ స్థితిగతుల పర్యవేక్షణ బారులుతీరిన ఓటర్లు ఘణనీయంగా పెరిగిన ఓటింగ్

రంగారెడ్డి జిల్లా, మే13(ప్రభాత ఉదయం): లోక్ సభ ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్ ప్రక్రియ చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో ప్రశాంతంగా ముగిసింది. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక పర్యవేక్షణలో పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని మహేశ్వరం రాజేంద్రనగర్ చేవెళ్ల శేరిలింగంపల్లి, పరిగి వికారాబాద్ తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. 7 శాసనసభ నియోజక వర్గాల పరిధిలో 2877 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ జరిపిన అనంతరం అన్ని చోట్ల ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

### గణణీయంగా పెరిగిన ఓటింగ్ శాతం :

మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి ఎన్నికల్లో మొదటి రెండు గంటలకే సగటున 10.28 శాతం ఓటింగ్ నమోదయ్యింది. అనంతరం కూడా అంతకంతకూ ఊపందుకుంది. ఉదయం 11 గంటల సమయానికి 20.35 శాతం జరిగిన ఓటింగ్, మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 34.56 శాతానికి, మధ్యాహ్నం 3.00 గంటల సమయానికి 45.35 శాతానికి, సాయంత్రం 5.00 గంటల సమయానికి 53.15 శాతానికి చేరుకుంది. పోలింగ్ ప్రారంభ సమయానికే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ లలో నిలబడి తమ చైతన్యాన్ని చాటుకున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచాలనే కృతనిశ్చయంతో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. ఓటరు అవగాహన కార్యక్రమాలతో పాటు, ఇంటింటికి ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయడం, అర్బన్ ప్రాంతాలలో గత ఎన్నికలలో పోలింగ్ తక్కువగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఆదర్శ పోలింగ్ స్టేషన్లను, మహిళలు, దివ్యంగులు, యువత కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఓటర్ల దృష్టిని ఆకర్షించింది. గత పార్లమెంట్ ఎన్నికల్లతో పోల్చుకుంటే ప్రస్తుతం నేటి సాయంత్రం 6 గంటల వరకు మహేశ్వరం 51.70%, రాజేంద్రనగర్ 53.13%, శేర్లింగంపల్లి 43.11%, చేవెళ్ల 70.84%, పరిగి 65.98%, వికారాబాద్ 64.44%, తాండూర్ 66.34 ఓటింగ్ శాతం అధికంగా నమోదైంది. పోలింగ్ సమయాన్ని ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు సమయాన్ని పెంచడం, ఓటర్లు 5 లక్షలకు పైగా నమోదు చేసుకోవడం వల్ల కూడా ఓటింగ్ శాతం పెరగడానికి దోహదపడింది. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ సమయం ముగిసినప్పటికీ, పలు పోలింగ్ స్టేషన్ల వద్దకు చేరుకున్న ఓటర్లకు ఓటింగ్ అవకాశం కల్పించారు.

### అతివలు మెచ్చేలా.. అందరూ వచ్చేలా :

చేవేళ్ళ పార్లమెంట్ నియోజిక వర్గ ప్రాంతంగా ఓటింగ్ శాతం పెంచేందుకు ఎంపిక చేసిన పలు పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మోడల్ పోలింగ్ కేంద్రాలుగా వీటిని తీర్చిదిద్ది.. ఓటు ఆవశ్యకతను అందరికీ తెలిసేలా చేశారు. పలు ప్రాంతాల్లో అధికారులు అట్టహాసంగా మోడల్ పోలింగ్ స్టేషన్‌లను ప్రారంభించారు. రాజేంద్ర నగర్, మహేశ్వరం, చేవేళ్ళ, బడంగ్ పేట్, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాలను సుందరంగా అలంకరించారు. ప్రాంతాల్లో మహిళల కోసం ఆదర్శ మహిళ పోలింగ్ కేంద్రాలలో ఓటరు లోపలికి వచ్చే క్రమంలో ఆహ్వాన తోరణాలు.. పూల వర్షంతో స్వాగతాలు పలికి, ఆహ్లాదకర వాతావరణం పోలింగ్ జరిగింది.

### వయోవృద్ధుల కోసం ఉచిత రవాణా సౌకర్యం :

వయోవృద్ధుల కోసం ఉచిత రవాణా సౌకర్యం వారి యొక్క ఇంటి దగ్గర నుండి పోలింగ్ స్టేషన్ కి మరియు పోలింగ్ స్టేషన్ నుండి ఇంటి వద్దకు కల్పించడం జరిగింది. వాటితో పాటుగా దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేయడం జరిగింది. అంధుల కోసం బ్యాలెట్ పేపర్, ఓటర్ స్లిప్స్ మరియు కరపత్రాలు బ్రెయిలీ లిపిలో తయారుచేసి వారికి అందించడం జరిగింది. నియోజకవర్గాల వారీగా మహిళలు, యువత, దివ్యంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్లు ప్రజలను ఆకర్షిస్తూ, ఓటింగ్ ప్రాధాన్యత గురించి అందరినీ ఆలోచింపజేసాయని కలెక్టర్ అన్నారు. గత ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ జరిగిన నియోజకవర్గాలపై, అర్బన్ సెగ్మెంట్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ స్వీప్ కార్యకలాపాలలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇచ్చాయని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద సాయుధ బలగాలను మోహరించడం జరిగిందన్నారు.

### కట్టుదిట్టమైన వెబ్ కాస్టింగ్ కంట్రోలింగ్ రూం :

నారమ్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక క్యాస్టింగ్ ద్వారా ఉదయం నుండి మొదలుకుని ఓటింగ్ ముగిసేంత వరకు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా పోలింగ్ స్టేషన్లలో కొనసాగిన పోలింగ్ తీరుతెన్నులను, ఓటింగ్ సరళిని అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ తో కలిసి పర్యవేక్షించారు. ఆయా పోలింగ్ బూత్ లలో నెలకొని ఉన్న పరిస్థితులను కంట్రోల్ రూమ్ మానిటర్ లలో ప్రత్యక్షంగా వీక్షిస్తూ, ఎక్కడైనా చిన్నచిన్న లోటుపాట్లను గమనించిన వెంటనే సంబంధిత అధికారులను, సెక్టోరల్ ఆఫీసర్లను అప్రమత్తం చేస్తూ పరిస్థితులను చక్కదిద్దారు.

ఎన్నికలను సజావుగా శాంతి యుతంగా నిర్వహించుటలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన పోలీస్ అధికారులకు, ఎఆర్ఓలకు, ఎఇఆర్ఓలకు, నోడల్ అధికారులకు, బిఎల్ఓలకు, బిఎల్ఓ సూపర్ వైజర్లకు, వివిధ శాఖలకు సంబంధించిన ఎన్నికల సిబ్బందికి ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి కృతజ్ఞతలు తెలిపారు.




పుప్పాలగూడ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సరఫరా పై పర్యవేక్షిస్తున్న ఎస్ ఈ పి వెంకన్న

## ఎన్నికల కోసం ప్రత్యేక విద్యుత్ ఏర్పాట్లు : ఎస్ ఈ వెంకన్న

గండిపేట, మే13(ప్రభాత ఉదయం) విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని విద్యుత్ సైబర్ సిటీ సర్కిల్ ఎస్ ఇ పి వెంకన్న తెలిపారు. సోమవారం గండిపేట మండలంలోని వివిధ ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాల వద్ద అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ అంబేద్కర్, అసిస్టెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ లతో కలిసి విద్యుత్ సరఫరా పై సమీక్షించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ల వద్ద ఎలాంటి విద్యుత్తు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.



కౌకుంట్లలో ఓటు వేసిన మాజీ మంత్రి సబితా రెడ్డి, కుమారులు

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి

### స్వగ్రామం కౌకుంట్లలో ఓటు వేసిన సబితా రెడ్డి, కుమారులు కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి లు

రాజేంద్రనగర్,మే13(ప్రభాత ఉదయం): మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సమేతంగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం చేవెళ్ల మండల కౌకుంట్లలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి పి.సబితా ఇంద్రారెడ్డి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు.అనంతరం పోలింగ్ బూత్ నుంచి బయటికి వచ్చి సిరా గుర్తును చూపించారు.ఓటు వేసిన వారిలో సబితా ఇంద్రారెడ్డి తనయుడు పి.కార్తీక్ రెడ్డి, పి.కౌశిక్ రెడ్డి,పి.కళ్యాణ్ రెడ్డి,కోడలు ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.



ఓటు వేసి సిరా చూపుతున్న గగన్ పహాడ్ బిజెపి నాయకులు

## గగన్ పహాడ్‌లో ఓటు వేసిన బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి

రాజేంద్రనగర్,మే13(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సర్కిల్ బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం వేసుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అన్ని విధాలుగా అండగా ఉండే వ్యక్తులనే ఎన్నుకోవాలని సూచించారు.ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు సూరెడ్డి సాయిరెడ్డి,శీలం జగన్మోహన్ రెడ్డి,రాజు గౌడ్, సూరెడ్డి కరుణాకర్ రెడ్డి,శ్రీరాములు,మల్లేష్,సూరెడ్డి సాయి కృష్ణారెడ్డి,గండయ్య,టి.శీను,రాఘవేందర్ గౌడ్,సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వరరావు వివాహ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న గ్రామ నాయకులు

## ఘనంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు వివాహ వార్షికోత్సవం

### రామేశ్వరరావుకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన స్థానిక నాయకులు

రాజేంద్రనగర్,మే13(ప్రభాత ఉదయం) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు-కళాశ్రీ (రమ) 34వ వివాహ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.హైదర్ గూడ బస్తీకి చెందిన స్నేహితుల ఆధ్వర్యంలో హైదర్ గూడలోని ఆయన నివాసానికి వెళ్లి మ్యాడం రామేశ్వర్ దంపతులను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.సన్మానించిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులు వనం నరసింహ మాదిగ, చెట్టిగారి నరేందర్,ఏ.కృష్ణారెడ్డి, కొంగళ్ళ బుచ్చయ్య,సనివెల్లి చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.



ఓటు వేసి సిరా చూపుతున్న భవాని కాలనీ ప్రతినిధులు

## భవానీ కాలనీలో 90% ఓటు వేసిన కాలనీవాసులు

బండ్లగూడ, మే13(ప్రభాత ఉదయం): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీ ( 8వ వార్డు) కాలనీవాసులు ఓటింగ్ లో పాల్గొని 90 శాతం ఓటు వేశారు. భవానీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ప్రతి కాలనీ వాసి ఓటు వేసేందుకు పనిచేశారు. దీంతో కాలనీవాసులు 90% మంది ఆసక్తిగా పాల్గొని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... తాము ఎంతో బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నామని అదేవిధంగా ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యుడు తన సమస్యల పరిష్కారం కోసం పనిచేసే కాలనీ అభివృద్ధికి అండగా ఉంటాడని ఆశిస్తున్నామన్నారు.



కుటుంబ సభ్యులతో ఓటు వేసిన అనంతరెడ్డి

## చిన్న గోల్కొండలో ఓటు హక్కు వినియోగించుకున్న పద్మావతి అనంతరెడ్డి

శంషాబాద్,మే 13( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని చిన్న గోల్కొండ హమీదుల్లా నగర్ పెద్ద గోల్కొండ. బహదూర్ గూడ గ్రామపంచాయతీ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గ్రామ మాజీ సర్పంచ్ గుర్రం పద్మావతి అనంతరెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని దేశ పరిపాలన దృష్టిలో ఉంచుకొని తగిన అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఐదు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే ఓట్ల పండుగలో ప్రతి ఒక్కరూ పాల్పంచుకొని తమ వంతుగా ఓటు వేసి సరైన నాయకులను ఎన్నుకోవాలని అనత రెడ్డి సూచించారు.

## పోలింగ్ సర్వేలో చేవెళ్లలో కొండా గెలుపు తథ్యం: గౌతమి రెడ్డి



ఉప్పర్ పల్లి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసినట్లు చూపుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి సోదరి గౌతమి రెడ్డి



చేవెళ్లలో భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం: బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్, మే 13(ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ లో బిజెపి భారీ మెజార్టీతో గెలుస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఉప్పరపల్లిలో పోలింగ్ బూతులలో ప్రజలు వేసిన ఓటింగ్ సరళిని బట్టి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో బిజెపి ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి అన్న గెలుపు కోసం ఉప్పరపల్లి, రాజేందర్ నగర్, డివిజన్, రాజేంద్రనగర్ అసెంబ్లీ, భారతీయ జనతా పార్టీ, ఉప్పరపల్లి సోదరు లు, గత కొన్ని రోజులుగా ఎంతో శ్రమించి ప్రచారం నిర్వహించారని వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని బొక్కా బాల్ రెడ్డి అన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోదరి గౌతమి రెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో తాము ప్రతి బూతు తిరుగుతూ పరిశీలించామని ప్రజలు బిజెపికి స్పష్టమైన మెజార్టీ ఇవ్వటానికి ఓటు వేసినట్లు ప్రజల నుంచి స్పందన లభించింది అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు మరోసారి కోరుకుంటూ చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు ప్రజలు స్పష్టమైన విశ్వాసంతో ఓటు వేశారన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.